




# కరపత్రం

SINCE 2014

మంగళవారం డిసెంబర్ 30 2025 | సంపుటి : 2 | సంచిక : 85 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

- హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్
- కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు
- కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు
- కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని



మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్‌టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు.

మిగతాది 2లో

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం
- డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు
- పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం
- సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే.

మిగతాద్ది 2 లో



2లో..

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని

**హైదరాబాద్,డిసెంబర్29:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు.

## డబ్బుల కోసమే
# జీహెచ్ఎంసీ డీలిమిటేషన్

- అడ్డగోలుగా విభజించి పడేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** జీహెచ్ఎంసీని అడ్డగోలుగా విభజించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ కేవలం డబ్బుల కోసం చేస్తున్నదనే అని అన్నారు. మర్చంట్ బ్యాంకర్ బ్రోకర్ చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు.

అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ అని పెట్టాడని.. దాన్ని కూడా తొందరలో ఏదో కార్పొరేషన్ చేస్తాడు కావచ్చని ఎద్దేవా చేశారు. ఏం చేసినా శాస్త్రీయంగా ఉండాలని.. కానీ ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోరని తెలిపారు. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజనపై సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. చర్చలో అన్ని విషయాలపైనా తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం ఏం చే?కుంటారో.. ఎవరికి లాభం చేకూర్చేలా చేసుకుంటారో వాళ్లిష్టమని అన్నారు.

2లో..



# ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు
- హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్ 29 :** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని,



2 లో

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో
# సంక్షేమ పథకాలు

» ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'

» అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 29:** ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు.



# అమెరికాలో రోడ్డు ప్రమాదం
# గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం

# ముగిసిన ఐబొమ్మ రవి పోలీసు కస్టడీ



**హైదరాబాద్:** ఐబొమ్మ నిర్వాహకుడు రవి పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. అతడికి న్యాయస్థానం విధించిన 12 రోజుల పోలీసు కస్టడీ ఇవాల్టితో ముగిసింది. ఐబొమ్మ కేసులో కీలక వివరాలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సేకరించారు. బ్యాంక్ లావాదేవీలను రవి ముందుంచి విచారించారు. ప్రహ్లాద్ అనే వ్యక్తి డాక్యుమెంట్లను రవి దొంగిలించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ప్రహ్లాద్‌ను బెంగళూరు నుంచి పిలిపించి రవి ఎదుటే విచారించారు. తన పేరుతో రవి పాన్, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసి ప్రహ్లాద్ షాక్‌కు గురయ్యారు.



2లో..

# డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

## కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

మొదటి పేజీ తరువాయి
మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ – శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి చైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి
అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి
డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు. సయ్యద్ సోయబ్ జాహిద్, బెలిమ్ అనస్ రహీమ్‌ను అరెస్ట్ చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన బాధితురాలిని నిందితులు భయపెట్టారు. ప్రభుత్వ, టెలికాం అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్ చేశారు. బాధితురాలి భర్తపై కేసులంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితురాలి నుంచి రూ. 1.95 కోట్లను కాజేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు అందడంతో విచారణ చేపట్టగా.. మ్యూల్ బ్యాంక్ ఖాతాల నుంచి నగదు మళ్లించినట్లు గుర్తించారు. దేశవ్యాప్తంగా 22 కేసుల్లో నిందితుల పాత్ర ఉన్నట్లు తేలింది. నిందితుల బ్యాంక్ ఖాతాల నుంచి 3.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. డిజిటల్ అరెస్ట్ పేరిట డబ్బులు అడిగితే ఎవరూ నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

### న్యూ ఇయర్.. ఆ లింకులు క్లిక్ చేయొద్దు..

న్యూ ఇయర్ పేరుతో వాట్సప్‌లో నకిలీ గ్రీటింగ్స్, ఆఫర్ లింకులను క్లిక్ చేయొద్దని టీజీసీసీఎస్‌బీ హెచ్చరించింది. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు ఆఫర్ల పేరుతో లింకులు వస్తాయని తెలిపింది. లింక్ క్లిక్ చేస్తే ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ అవుతుందని పోలీసులు తెలిపారు. గ్రూప్ మెసేజ్‌ల ద్వారా స్కామ్ లింకులు ఫార్వర్డ్ అవుతున్నట్లు గుర్తించామన్నారు. వాట్సప్ టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేయాలని పోలీసులు సూచించారు. ఏపీకే ఫైల్ ద్వారా ఓటీపీ, బ్యాంక్ వివరాలు, వాట్సప్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తున్నారని, మెసేజ్ లింకుల ద్వారా యాప్‌లను ఇన్‌స్టాల్ చేయొద్దని పోలీసులు సూచించారు. సైబర్ మోసం జరిగితే బాధితులు వెంటనే 1930కు కాల్ చేయాలని చెప్పారు. మోసపోతే cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## డబ్బుల కోసమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్

మొదటి పేజీ తరువాయి
కానీ తమకు మాత్రం 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నిక చారిత్రాత్మక ఎన్నిక అని తెలిపారు. అలాంటి ఎన్నికలు ఇప్పటివరకు చూడలేదని.. మళ్లీ చూడబోమని చెప్పారు. గతంలో ఓల్డ్ సిటీలో కూడా బీఆర్ఎస్ రెండు సీట్లు గెలిచామని గుర్తుచేశారు. గతంలో మేం గెలిచిన సీట్లు ఇంకా ఎవరు గెలవలేరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి షేక్‌హ్యాండ్ ఇవ్వడంపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ అంటే గౌరవం ఉంటే చాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రికి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని.. ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకూల వాతావరణం ఉంటే మంచిదేనని అన్నారు.

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

మొదటి పేజీ తరువాయి
ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.

ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ౖ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూసీకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూసీకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

మొదటి పేజీ తరువాయి
ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్‌సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్‌సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేధికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రిబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో
శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సత్తా చాటిన కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి

**– ఓక్స్ వేదికగా అభినందించిన సిఎం చంద్రబాబు**

ఎఫ్‌ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్‌ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు. ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎఫ్‌ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## రాజాంలో వైకాపా నుంచి టిడిపిలో చేరికలు

జిల్లాలో వైసీపీకి మరో గట్టి షాక్ తగిలింది. వైకాపా నుంచి సుమారుగా 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఫ్యాన్ పార్టీని వదలి పసుపు కండువా కప్పుకున్నాయి. ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ నేతృత్వంలో వీరు టీడీపీలో చేరారు. వీరికి పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. రాజాం నియోజకవర్గంలో వైసీపీపై తీవ్ర అసంతృప్తితో వీరు పార్టీ మారారు. ఈ చేరికలతో టీడీపీకి స్థానికంగా బలం పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

**– అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**

సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు.

ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ.3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మెయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రిమినల్స్ అధునాతన సాంకేతికతను ఉపయోగించి అమాయకులను మోసం చేస్తున్నారని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

## మహిళ హత్య కేసులో 14 ఏళ్ల తరవాత తీర్పు హంతకుడికి మరణశిక్ష విధించిన కోర్టు

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్‌లో 2011లో చోటుచేసుకున్న దారుణ హత్యకేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌కి కోర్టు మరణశిక్ష విధించింది. మూడో అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు ఈ కేసులో తుది తీర్పు ఇచ్చారు.మహిళను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగినట్లు విచారణలో తేలింది. అప్పటి సనత్‌నగర్ పోలీస్ కానిస్టేబుల్ కప్పరి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తు సమయంలో పటిష్టమైన ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలైంది. నిందితుడికి మరణ శిక్ష విధించడంతో 14 ఏళ్ల తర్వాత బాధితురాలికి న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. సీపీ అవినాశ్ మొహంతి ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ తీర్పుతో మహిళలపై జరిగే హింస ఘటనలపై చట్టపరమైన దృఢమైన సందేశమని పోలీసులు వ్యాఖ్యానించారు.

## పట్టుబడ్డ మావోల రిమాండం పొడిగింపు

ఇటీవల పట్టుడబడ్డ మావోయిస్టులకు రిమాండ్ పొడిగించారు. పటమట, పెనమలూరు పోలీసులకు చిక్కిన మావోయిస్టు నిందితుల రిమాండ్ సోమవారంముగియాల్సి ఉంది. అయితే, మావోయిస్టులను మరింత సమగ్రంగా విచారించాలని పోలీసులు భావించారు. ఈక్రమంలో మావోల రిమాండ్ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయాధికారి ఎదుట పోలీసులు హాజరు పరిచారు . ఈ నేపథ్యంలో మావోయిస్టులకు 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు న్యాయాధికారి. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో, రాజమండ్రి సెంట్రల్
జైల్లో రిమాండ్ ఖైదీలుగా మావోయిస్టులు ఉన్నారు. వీరిని రిమాండ్‌లోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులు అనుకున్నారు. మావోయిస్టులను విచారిస్తే మరికొన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

## సనాతన హిందూ ధర్మపరిరక్షణ

**– దారితప్పిన వాళ్లకు అఖండ–2 కనువిప్పు కావాలి**
**– బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్**

ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ –2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 –తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్, అధికార ప్రతినిధి జె.సంగప్ప, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్‌తో సహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్‌తో కలిసి ఈ సినిమాను చూశారు. అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.

'అఖండ– 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ– 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ –2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ–2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు.

'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 'అఖండ –2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# ప్రతి గ్రామపంచాయతీలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి - పంజాల అశోక్ గౌడ్

- ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**గజ్వేల్ డిసెంబర్ 29, కరపత్రం ప్రతినిధి**
గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన గజ్వేల్ లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజశేఖరరెడ్డి కి ప్రతి గ్రామ పంచాయతీ లో నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం ద్వరానే జరుగుతుంది కావున నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యమంత్రి ఫోటో ఏ విధంగా పెడతారో అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని తెలపడం జరిగింది అని అన్నారు ,మరో వారం రోజుల్లో నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోతే మా మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ఫోటోను మేమే స్వయంగా ప్రతి గ్రామ పంచాయతీ లో పెడతామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వంజరి రాజు, వెంకటేష్ గౌడ్ మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్ మండల నాయకులు కర్నాల శ్రీనివాసు ,కూమర్ గౌడ్,గణపతి, స్వామి ,బాచిని శివప్రసాద్,స్వామి,చంద్రం, నరేష్ గౌడ్, కరుణాకర్,యాదగిరి, నవీన్, మహేష్,రవిదంర్, మల్లేశం ,మహెందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# లారీ అతివేగంతో కారు డి. కొనడంతో ముగ్గురు మృతి







**కరపత్రం ప్రతినిధి జనగాం జిల్లా**
తేదీ. 29. 12. 2025ఈరోజు తెల్లవారుజామున సుమారు 5:30 గంటల నుండి 06:00 గంటల మధ్యలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం మిట్టపల్లి గ్రామాల మధ్య నేషనల్ హైవే పై లారీ నంబర్ MH 25AJ 5543 మరియు కార్ నెంబర్ T G 27A 2203 (NEXON) రెండు ఎదురెదురుగా ఢీకొన్నవి. యాక్సిడెంట్ కావడంతో అనంతరం లారీ డ్రైవరు పరారీలో ఉన్నాడు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఇద్దరు చనిపోగా మార్గ మధ్యలో మరొకరు మృతి ముగ్గురికి దెబ్బలు తగలగా 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు కారులో ప్రయాణిస్తున్న జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన వాళ్లు గుర్తించారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన (13) మందికి 1,13,000/- జరిమానా**



**గజ్వేల్ డిసెంబర్ 29,కరపత్రం ప్రతినిధి**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 15 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సి. మనివీర్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (13) మందికి 1,30, 000/- రూపాయల జరిమానా (02) వ్యక్తులకు 01 రోజు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

- రైతుల నీటి కష్టాన్ని తీర్చాలని వినతి



**గజ్వేల్ డిసెంబర్ 29, కరపత్రం ప్రతినిధి**
రైతుల నీటి కష్టాన్ని తీర్చాలని కోరుతూ సింగాటం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సోమవారం హైదరాబాదులో కలిసి సింగాటం బూరుగుపల్లి అనంతరావుపల్లి పిడిచేడ్ గ్రామాలకు మల్లన్న సాగర్ కెనాల్ నుండి నీటిని విడుదల చెయ్యాలని గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు కార్యక్రమంలో సింగాటం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తాటికొండ రామిరెడ్డి కీసరి కరుణాకర్ గౌడ్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నకొండూర్ గ్రామ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం

- తిగుళ్ల చంద్రయ్య చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
చిన్నకొండూర్ గ్రామ సర్పంచుగా గెలిపించిన చిన్నకొండూర్ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని నూతన సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య అన్నారు. చిన్నకోడూరు గ్రామంలో రైతులు బావుల కాడికి వెళ్లే దారి కి కి ఇరువైపులా చెట్లు పెరగడం వల్ల రోడ్ సరిగ్గా కనపడక రైతుల ఇబ్బందిని గమనించిన నూతన సర్పంచ్ జెసిబి తో కంప చెట్లను తీసి వేయడం జరిగింది. నిరంతరం ప్రజపక్షమే తన ఆశయమని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాల ఫలితంగానే నేడు సర్పంచ్ పదవి లభించిందని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చూపిన బాటలో పయనిస్తూ వారు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని అన్నారు. తన హయాంలో చిన్నకొండూర్ గ్రామ పంచాయతీని జిల్లాలో





ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకం ను అర్హులైన వారికి అందించడమే నా ప్రధాన ధ్యేయమని అన్నారు. నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తాను. గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకొచ్చేలా,ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్ ల తో కలిసి సమన్వయంతో పని చేస్తాను అని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు,



పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు న్యాయం అందే విధంగా తన సేవలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ ఎన్నిక చిన్నకొండూర్ గ్రామంలో ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు ప్రజలు, యూవకులు అభిప్రాయపడ్డారు అని అన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో చరిత్ర సృష్టించిన అభినయ కూచిపూడి

- రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చింతల్ డాన్స్ అకాడమీ

**హైదరాబాద్, డిసెంబర్ 27 కరపత్రం ప్రతినిధి**
చింతల్‌కు చెందిన అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక "కూచిపూడి కళా వైభవం %-% 2" కార్యక్రమంలో పాల్గొని రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.
ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అకాడమీకి చెందిన 57 మంది విద్యార్థులు ఒకే వేదికపై సమన్వయంతో, శాస్త్రీయతతో కూడిన కూచిపూడి నృత్యాన్ని అత్యున్నత స్థాయిలో ప్రదర్శించారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే నృత్య భంగిమలు, తాళలయ సమన్వయం, భావవ్యక్తీకరణతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.
ఈ అద్భుత విజయానికి అకాడమీ వ్యవస్థాపకురాలు, ప్రముఖ కూచిపూడి నృత్య గురువు కొండూరు నాగ సుధ



గోపాల్ అందించిన కఠినమైన శిక్షణ, అంకితభావమే ప్రధాన కారణమని కళాభిమానులు ప్రశంసించారు. గురువు మార్గదర్శకత్వంలో శిష్యులు సాధించిన ఈ ఘనత అకాడమీకి మాత్రమే కాకుండా హైదరాబాద్ నగరానికే గర్వకారణంగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధనలో



భాగమైన విద్యార్థులు: పీ.ఎన్.ఎన్.వి. గాయత్రి దేవి, కె. హర్షిణి, జి. మౌనిక, లోహితా రెడ్డి, నందిత తదితరులు విశేషంగా రాణించారు. ఈ విజయానికి తల్లిదండ్రులు, కళాభిమానులు, సాంస్కృతిక ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ, అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గజ్వేల్ ఎమ్మెల్యేగా... కెసిఆర్ ఉండడం ఇక్కడి ప్రజల దురదృష్టకరం

**- ప్రజల సొమ్ము అప్పనంగా మేస్తున్న గులాబీ అధిపతి కేసీఆర్**
**- ముంపు బాధితులు, గజ్వేల్ ప్రజల సమస్యలు గాలికి వదలడం సిగ్గుచేటు**
**- క్యాబినెట్ హోదా పొందుతున్న కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**
**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ డిసెంబర్ 29 కరపత్రం ప్రతినిధి**
గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం కాగా, సమస్యలను గాలికి వదిలి ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం



సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులు, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించాల్సిన కేసిఆర్ అవేమి పట్టించుకోకుండా హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోవడం సిగ్గుచేటని నిలదీశారు. కేవలం ప్రభుత్వ సదుపాయాలు, ప్రజల సొమ్మును ఎంజాయ్ చేస్తున్న ఆయన ఒక్క నిమిషం కూడా ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ వారిని అరిగోస పెడుతున్నట్లు చెప్పారు. పేద ప్రజల లక్షల కోట్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం ఇప్పటికే విచ్చిన్నం కాగా, పేదల ఉసురు ఊరికే పోదని ఎద్దేవా చేశారు. ముంపు బాధితులకు అరచేతిలో వైకుంఠం చూపిన కేసీఆర్, హరీష్ రావు, అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిలకు వారి ఉసురు తప్పకుండా తగులు తుందని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి హోదాలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ గజ్వేల్ నియోజక వర్గానికి నయా పైసా సాధించకపోవడం ప్రజలు చేసుకున్న పాపమని, దమ్ముంటే ఇక్కడి బిఆర్ఎస్ నేతలు ఫాంహౌజు వెళ్లి కేసీఆర్ ను నిలదీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నేతలు సమీర్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, జహంగీర్, భాస్కర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయ కేసులో ఇద్దరు అరెస్టు

**జగదేవ్పూర్ డిసెంబర్ 29, కరపత్రం ప్రతినిధి**
జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినామని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డీ తెలిపారు జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ శ్రీ ఓ. దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి జగదేవ్పూర్ గ్రామ శివారులోని కెనాల్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కొండపోచమ్మ వైపు నుండి జగదేవ్పూర్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న మోటార్ సైకిల్‌ను అడ్డుకొని తనిఖీలు చేయగా వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన మంకి వంశి ( 23),నర్సంపల్లి గ్రామానికి చెందిన గంటె



మనోజ్, (19) నిందితుల వద్ద 47 గ్రాములు నిషేధిత గంజాయి లభ్యమైంది. గంజాయిని సీజ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారుస్వాధీనం చేసిన వస్తువులుష
నిషేధిత గంజాయి – 47 గ్రాములు. సెల్ ఫోన్లు – 02 (రెండు) మోటార్ సైకిల్ – 01 (AP-24-N-7872) నిందితులు పోతరెడ్డి పల్లి ప్రాంతం నుండి గంజాయి తెచ్చుకుని వినియోగం విక్రయం చేస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గంజాయి సంబంధిత అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు

# పోలీసు విధులకు ఆటంకం నలుగురు పై కేసులు నమోదు

**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్-**

**గజ్వేల్ డిసెంబర్ 29, కరపత్రం ప్రతినిధి**
పోలీసు విధులను అడ్డుకున్న నలుగురుపై కేసులు నమోదైన ఘటన సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటుచేసుకుంది గజ్వేల్ సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 7 గంటల గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, సిబ్బందితో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గజ్వేల్ పట్టణం తూప్రాన్ వై జంక్షన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తుండగా పిట్ల నర్సింలు తండ్రి బాలయ్య ( 34 ) నివాసం అంకిరెడ్డిపల్లి, మండలం రాయపోల్,గట్ల మైపాల్ తండ్రి నారాయణ (29 )గ్రామం వీరానగర్, మండలం రాయపోల్ సిద్దాల రాజు తండ్రి పోచయ్య ( 30 )గ్రామం అంకిరెడ్డిపల్లి, మండలం రాయపోల్ పయ్యావుల గణేష్ తండ్రి సురేష్ (32 )గ్రామం మిరుదొడ్డి, పంచాయతీ సెక్రటరీ,అంకిరెడ్డిపల్లి





రాంసాగర్ పై నలుగురు నిందితులు విధులకు ఆటంకపరచి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించే అధికారం మీకు ఎక్కడిది ఇష్టం వచ్చినట్లు మాట్లాడి విధులకు ఆటంకపరిచినారు పై నలుగురు నిందితులపై గజ్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా గజ్వేల్ ఎస్సై ప్రేమ్ దీప్ పై నలుగురి నిందితులపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు పై నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పోలీసు విధులకు ఆటంకపరిచిన ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ గురించే విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం డిసెంబర్ 30 2025

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో..

## - అంగరంగవైభవంగా 9వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం..

### - ధ్యాన సాధనయే భక్తి యోగం- బ్రహ్మర్షి పితామహ పత్రీజీ

**కరపత్రం ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 29:**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ వీడియో సందేశంలో భక్తి అనే అంశం గురించి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. మీరాదేవికి కృష్ణుడి మీద భక్తి అని, సంగీతప్రియులకు సంగీతం పట్ల, ఆదిశంకరాచార్యులకు ఆత్మజ్ఞానం మీద, గౌతమ బుద్దుడికి ధ్యానం మీద , పిరమిడ మాస్టర్లకు ధ్యాన ప్రచారం మీద భక్తి అని తెలిపారు. భక్తి విశేషం అన్ని చోట్ల ఉందన్నారు. భక్తి అంటే సమర్పణ అని తెలియజేసారు. మనసొంత స్వరూపంతో అనుసంధానం కావడమే భక్తి అని వివరించారు. భక్తి అంటే మనగురించి మనం తెలుసుకోవడం, నేను అంటే ఏమిటీ, నా స్వస్వరూపం ఏమిటీ? దానికి ఎలా చేరుకోవాలి అని తెలుసుకోవడం అని చెప్పారు. పీఎస్ఎస్ఎం కూడా ఇదే చెబుతుందన్నారు. ధ్యాన సాధనయే భక్తి యోగమని, ధ్యాన సాధన కాకుండా భక్తి యోగం ఎక్కడా లేదని స్పష్టం చేసారు. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీతలో అర్జునుడితో నీతో నీవు గడుపు, యోగివికా, ధ్యాన సాధన చేయి అని బోధించారని చెప్పారు. పిరమిడ్ మాస్టర్లందరూ భక్తాగ్రసులన్నారు. అనాపాన సతి భక్తి యోగానికి దారి అని స్పష్టం చేసారు






**ఎలాంటి భయంలేకుండా జీవించాలి- పరిణిత పత్రి.**
ధ్యానులు ఎలాంటి భయంలేకుండా జీవించాలన్నారు బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రి. ప్రతి పిరమిడ్ మాస్టర్ నిర్భయంగా జీవిస్తారని తెలిపారు. ధ్యానం చేసే వారు నిర్భయంగా ఉంటారన్నారు.గతం నుంచి భయం పుడుతుందని చెప్పారు. మనం సన్మార్గంలో నడుస్తున్నప్పుడు విశ్వం తోడుగావుంటుందని, దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. భయంతో ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు ఆధ్యాత్మికంగా ఎదిగితే భయంపోతోందని చెప్పారు. అదేవిధంగా ధ్యానసాధనతో భయాలను తొలిగిపోతాయన్నారు. ధ్యానం బాగా చేసి ఆత్మశక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్లకుండా, చట్టాలకు వ్యతిరేకంగా వెళ్లకుండా మంచి మార్గంలో నడిస్తే దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు.

**బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానాన్ని అందరికీ చేరువచేసేందుకు ఎన్నో త్యాగాలు చేసారు - పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్లహన్మంతరాజు**
బ్రహ్మర్షి పత్రీజీ కి కృతజ్ఞతగా ప్రతి ఒక్కరికీ ధ్యానం నేర్పించాలని ధ్యానులకు,పిరమిడ్ మాస్టర్లకు సూచించారు పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు. బ్రహ్మర్షి పత్రీజీ ఎంతో త్యాగం చేసి జీవితాంతం కృషి చేసి అందరికీ ధ్యానం అందించారని కొనియాడారు. కొత్తవారికి ధ్యానం నేర్పించి, పిరమిడ్ నిర్మాణం చేస్తున్నవారికి సహాయం చేసి, బ్రహ్మర్షి పత్రీజీకి కృతజ్ఞత తెలియజేయాలని కోరారు. ధ్యానం, సేవ రెండు ముఖ్యమైనవే అని స్పష్టం చేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేసేందుకు హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు గత కొద్ది నెలలుగా కఠోర శ్రమ చేస్తున్నారని ప్రశంసించారు.ఇంత గొప్ప కార్యక్రమానికి అన్నీ విధాలుగా చేయూత ఇవ్వాలని ధ్యానులను కోరారు. అన్నదానానికి మించిందిలేదని, అందరూ అన్నదానానికి తమ వంతు సహాయం అందించాలన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలైన ధ్యానజగత్, శాకాహారజగత్, పిరమిడ్ జగత్ ల కోసం ప్రతి ధ్యాని విశేష కృషి చేయాలని కోరారు.

# కెపిహెచ్బి కాలనీలో దంతులూరి సుబ్బరాజు దశదినకర్మ...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కె. పి. హెచ్. బి. ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకురాలు లక్మి రాజు తమ్ముడు దంతులూరి సుబ్బరాజు దశదిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా విచ్చేసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్ నిమ్కర్. జన్ను సాయి శ్రీనివాస్. రాజేష్ రాయ్. పాతూరు గోపి. రెడ్డి. చిక్కం వంశీ. తిరుపతిరావు. వెంకటేశ్వరరావు. భవాని.కన్నాలత. భారతి. హేమ. సావిత్రి.సుమతి. కాంతమ్మ. మల్లికాంబ. మనీ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ భువనవిజం గ్రౌండ్స్ లో అట్టహాసంగా స్పోర్ట్స్ కార్నివాల్ ఉత్సవాలు...






**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కె పి హెచ్ బి కాలనీ భువన విజయం గ్రౌండ్లో స్పోర్ట్స్ కార్నివల్ ఉత్సవాలను భువన విజయం సేవా సమితి అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాక్స్ క్రికెట్, బాడ్మింటన్, టెన్నిస్, కిడ్స్ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ 100ఫీట్, 200ఫీట్, పరుగు పందేలు,లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, బీమ్ బ్యాగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన విజేత లకు జనవరి 25 వ తేదీన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ కార్నివాల్ ను వ్యాపార ప్రముఖులు వెంకటరావు, సత్యనారాయణ (పండు) సహాయ సహకారాలతో భువన విజయం సేవా సమితి ప్రెసిడెంట్ గురువు తిరుపతి రావు, సభ్యులు పి. వి రావు, నాగప్రసాద్ , రమణారెడ్డి, అమరప్రభు, వెంకట్, సుభాష్ వేణు, మురళి, కళ్యాణి, అరుణ శ్రీ లక్ష్మీ తదితరులు ఘనంగా నిర్వహించారు.

# పంచశీల పాఠశాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ఎన్ని నియోజకవర్గ పరిధిలోని మూసాపేటలోని పంచశీల పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పి.బాబురావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ , నాయకులు ఎన్ ఎస్ నారాయణ, తూము వేణు, తూము సంతోష్, బండ బద్దల భాస్కరరావు, రవి గౌడ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**జహీరాబాద్ కరపత్రం ప్రతినిధి డిసెంబర్ :29**
మాజీ ప్రజా ప్రతినిధులైనటువంటి లిమాజీ సర్పంచుల బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ దిడిగి మాజీ సర్పంచ్ కరుణ్ రాజ్ ,రాయి పల్లి డి సర్పంచ్ విజయ్ ని ఈ రోజు తెల్లవారుజామున ఇంటి వద్ద అరెస్ట్ చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ ఎన్నాళ్లీ అరెస్టులు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు పోలీసులు పది పదిహేను సార్లు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బధించడం జరిగిందని మాజీ సర్పంచులు గ్రామ ప్రథమ పౌరులుగా కొనసాగి అప్పులు తెచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించి వీధి లైట్లు వేయించి ఇలా అనేక కార్యక్రమాలకు గ్రామ పంచాయితీ లో నిధులు లేనప్పటికీ సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులను అగౌరవపరుస్తూ పెండింగ్ బిల్లులను చెల్లించడం చేతగాక పోలీసులచే అక్రమ అరెస్టులను చేయించడం దారుణం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు డిమాండ్ చేశారు




# బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో ఉత్సాహవంతమైన పోటీలు...

**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో ఉత్సాహవంతమైన మ్యాచ్‌లు ఆడారు.



హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు యువత ఐక్యత శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు డిసెంబర్ 28, 2025న రాత్రి బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో క్రికెట్ మ్యాచ్‌లు ఆడారు. మొత్తం 15 మంది సభ్యులు 2 బృందాలుగా విభజించుకుని ఉత్తేజకరంగా పోటీపడ్డారు. చివరికి 'స్టార్స్ టీమ్' విజయం సాధించింది. ఈ సందర్భంగా
హైదర్ నగర్ డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మాట్లాడుతూ
ఈ కార్యక్రమం యువతలో రాజకీయ ఆసక్తి, సమాజ సేవా భావాన్ని పెంచడానికి మార్గదర్శకంగా నిలిచింది అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ యువజన నాయకులు డి.నిఖిల్, మహేశ్,కిరణ్,రాకేష్,శివ ప్రసాద్,శామ్యూల్, అజ్జు,తరుణ్, టీంకు, మహేందర్, వినయ్ , శ్రీను, సాయి టిప్పు, అభి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న 5వ వార్డ్ మెంబర్

### - బికట్కూరి ప్రశాంతి లింగస్వామి గౌడ్

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డ్ మెంబర్ కట్కూరి ప్రశాంతి లింగస్వామి ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా 5వ వార్డ్ మెంబర్ గా నన్ను గెలిపిస్తే మన వార్డులో గల రోడ్డుపై రాకపోకలు అధికంగా ఉండడం వలన వృద్ధులకు గాని ,పిల్లలకు గాని, వాహనాల చేత ఇబ్బంది కలగకుండా రోడ్డుపైన బ్రేక్ కట్టలు నిర్మిస్తానని వాగ్దానం చేశారు. ఆ వాగ్దానంలో భాగంగా 5వ వార్డ్ నెంబర్ గా గెలిచిన తదుపరి ఇచ్చిన మాట ప్రకారం రోడ్డుపైన బ్రేక్ కట్టల నిర్మాణం సోమవారం రోజున చర్చి నుండి చౌరస్తా వరకు గల రోడ్డుపై తన సొంత నిధులతో 5 బ్రేక్ కట్టలు నిర్మాణం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలకరాజు చందన రాజు, ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్, కట్కూరి వెంకటేష్ గౌడ్, వీరమల్ల శ్రీను, కట్కూరి నరసింహ, బాలగోని భాస్కర్, బాలగోని క్రాంతి, షేక్ సాదిత్, ఎల్లంకి జంగయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథం చాటుకున్న ఎల్లంబావి గ్రామ ఉపసర్పంచ్

### - సామిడి శ్రీనివాసరెడ్డి ఎల్లం బావి గ్రామ ఉప సర్పంచ్

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
చౌటుప్పల్ మండలం ఎల్లం బావి గ్రామానికి చెందిన చెరుకు ధనలక్ష్మి ఈ రోజు ఉదయం మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్లం బావి గ్రామ ఉపసర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి వారి పార్థివ దేహానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, మానవతా దృక్పథంతో ఎల్లం బావి గ్రామ ఉప సర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి ఆమె అంత్యక్రియలు కార్యక్రమం కోసం ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం మొత్తం అంత్యక్రియలు చేయుటకకి ముందుకు వచ్చారు.గ్రామ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన తనకు తోచిన సహాయం చేయడం అపద సమయం లో ముందుండి ఆదుకుంటున్న గ్రామ ఉప సర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి ని గ్రామ ప్రజలు యువకులు అభినందించారు. ఎన్నికల సమయంలో గెలవకముందుకు ఎన్నో హామీలు ఇచ్చిన నాయకులను చూసాము, గెలిచాక హామీలను మరిచిపోయే నాయకులను కూడా ఎందరినో చూసాము, కానీ ఎల్లం బావి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎప్పుడు ప్రజల మధ్యలోనే ఉంటారు తనకు తోచిన సహాయం చేస్తాడు అని గ్రామ ప్రజలు కొనియాడారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాపరెడ్డి

**గజ్వేల్ డిసెంబర్ 29 కరపత్రం ప్రతినిధి**
గజ్వేల్ మండలంలోని పిడిచెడ్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్ల రాములు ఆకస్మాత్తుగా గుండెపోటు తొ మృతి చెందాడు విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి వారి భౌతికకాయానికి పూలమాలవేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారి వెంట మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, గ్రామ సర్పంచ్ సర్పంచ్లు ఫోరం అధ్యక్షుడు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి తదితరులున్నారు

## మునగాల యాదగిరి కి ఘనంగా సన్మానించిన 3 వార్డు మెంబర్ పందుల ప్రియాంక లింగస్వామి

**మునుగోడు కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 29**
మునుగోడుకు చెందిన పంచాంగ సిద్ధాంతి,జ్యోతిషులు మునగాల యాదగిరి ఆచార్యులు ఈ నెల 14న మధురైలో జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఫ్లోరిడా ద్వారా జ్యోతిష పరిశోధనలో డాక్టరేట్ పట్టా పొందారు.నక్షత్ర నాడీ సిద్ధాంతం మీనా2 పద్ధతిలో జాతకంలో ప్రభుత్వ ఉద్యోగం రావడానికి ఎలాంటి గ్రహ స్థితి వలన పొందుతారనే విషయంపై ప్రో.డా.శరవన్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు.జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రో.డా.ఎన్ వి.ఆర్ రాజా ,సి.ఇ.ఓ ప్రో.డా హైమావతి పలువురు జ్యోతిష శాస్త్ర పరిశోధకుల సమక్షంలో మునగాల యాదగిరి ఆచార్యులు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగశేఖర్, రేవెల్లి సైదులు పామనుగుళ్ళ నవీన్ కుమార్ మునగాల సీతయ్య, పందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు




# నూతన సర్పంచ్ గా ఎన్నికైన పాత్రికేయులు దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన బండి రమేష్

**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన దామోదర్ రెడ్డి సోమవారం కూకట్పల్లి నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గాభవన్లో టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. దామోదర్ రెడ్డి ఎన్నికల ముందు వరకు హైదరాబాద్ కూకట్పల్లి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రాంతాల్లో పాత్రికేయులుగా పని చేశారని రాష్ట్రంలో పంచాయితీలకు ఎన్నికలు ప్రకటించడంతో ఎన్నికల్లో పాల్గొన్న దామోదర్ రెడ్డి తన స్వగ్రామం నుంచి ప్రెసిడెంట్ గా గెలుపొందారు అన్నారు. తనను కలిసిన దామోదర్ రెడ్డిని అభినందిస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి మేర కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, రాఘవేంద్ర, విటల్ రెడ్డి, మొయినుద్దీన్, హమీద్, కొండల్ రెడ్డి, కిట్టు, రజినీకాంత్ ,తిరుపతయ్య, మధుమోహన్, వినయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ నగర్ లో సీనియర్ సిటిజన్స్ భవనం ఘనంగా ప్రారంభం...

### - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీనియర్ సిటిజన్ బిల్డింగ్ను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ కె నవీన్ రావు బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతినగర్ పరిసర ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ టిఆర్ఎస్ అధ్యక్షుడు స్వేచ్ఛ ప్రభాకర్ గౌడ్, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమన్న అశోక్ శ్రీనివాస్ , మాజీ అధ్యక్షుడు వినోద్ కుమార్, అశోక్ కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.